10వతరగతి తెలుగు 2010మార్చి మొడల్‌పేపరు2011

-----------------------------------------

**ఈక్రింది పద్యములలొ *ఒకదానికి* ప్రతిపదార్థము వ్రాయుము?**

1) భువనైకప్రభుడైన ఇంద్రునకుసంపూద్యంబుగాజేయును
త్సవమే నర్పుడనేహరింపనన కుత్సాహంబుతో బూజగొ
న్న విహీనాత్మునిమేముసైపమనుచున్ శక్రాజ్ఞ గోవర్ధనా
ద్రి వెసంద్రొక్కెడు నాగజుట్టుకొనియుద్రేకించె జీమూతముల్

2) ఆకాశమ్మది చీకటిల్లు శశితారార్కావళుల్ మిణ్గురుల్
లోకంబియ్యది చీకటింటి పరదాలోదాగుమృత్పిండ మిం
దా కల్పింపగ జూచెదేల?పరిహాసార్థమ్మొ దీపావళీ
ప్రాకారమ్ములు?తామసీధరణి కంపంబల్లదే వచ్చెడిన్

**ఈ క్రింది పద్యములలో *ఒకదానికి* భావము వ్రాయుము?**

3) మృత్యుభయంకరమైనఅలలు
శిశువుకి ఊయ్యాలలూపేతల్లివలె
అర్థలేని జోలపాటల్నిపాడుతున్నాయి
సముద్రం పిల్లలతో ఆడుకుంటోంది.

4) అన్నమయములైనవన్నిజీవమ్ములు
కూడు లేక జీవకోటి లేదు
కూడుతినెడికాడ కుతభేదమేలకో
కాళికాంబ; హంస కాళికాంబ

**ఈ క్రింది పద్య సందర్భములలో *ఒక దానికి* సమాధానము వ్రాయుము?**

5) పారవైచితే మిన్నులు పడ్డచోట.

6) కరసానపట్టినది ఖడ్గలతికకుకూడ

**ఈ క్రింది గద్య సందర్భములలో *ఒక దానికి* సమాధానము వ్రాయుము?**

7) డబ్బుసెడ్డ పాపిష్టిది తల్లీపిల్లల ఆశలుచంపుతాది

8) సప్తాహాల వల్ల సమస్యలు పరిష్కారం కావు

**ఈ క్రింది పద్యములలో *ఒక దానికి* పూరింపుము?**

9) ఎవరోమోక్షమునిచ్చువారలని---------------బుట్టిలేడెవ్వడున్

10) తమయుదకమ్ము-----------------దయాహృదయా శుభోదయా

**ఈ క్రింది పద్య ప్రశ్న లలో *రెండింటికి* సమాధానము వ్రాయుము?**

11)జడివాన పాఠ్య సారాంశమును వ్రాయుము?

12) గీతాంజలి సారాంశము?

13 ప్రవరుడు తననుగురించి ఎవరెవరు ఏవిధముగ బాధపడతారని తలచుకున్నాడు

**ఈ క్రింది గద్య ప్రశ్న లలో *రెండింటికి* సమాధానము వ్రాయుము?**

14) అంబేద్కర్ జీవిత నిర్మాతలు-గురువులను గూర్చివ్రాయుము?

15)మనసంస్కృతి మీద పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఎలా ఉంది?

16) వదరుబోతు,సాక్షి వ్యాసాల తారతమ్యము?

**ఈ క్రింది ప్రక్రియాపరిచయములలో *ఒక దానికి* సమాధానము వ్రాయుము?**

17) కథానిక 18) వార్తావ్యాఖ్య

**10వతరగతి,తెలుగు మోడల్ పేపరు-2,మార్చి -2011**

**మొదటి భాగము**

**ఈక్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాధానము వ్రాయుము?**

1) పార్వతీశం వ్యక్తిత్వం ఎట్టిది?

2) పార్వతీశం దృష్టిలో లక్ష్మీప్రసన్నత?

**ఈక్రింది పాత్రలలో ఒక దాని స్వభావమును వ్రాయుము ?**

3) పార్వతీశం తండ్రి

4) చెన్నపట్నం సత్రంలోని నల్లబ్రాహ్మణుడు?

**ఈక్రింది వాటి లో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్న దేమిటో 6 వాక్యాలకుమించడా వ్రాయండి?**

5) రైలులో గొలుసుకు సామానుకట్టిన విధానమును బట్టి మీరు ఏమి తెలుసుకున్నారు

6) ధామస్‌కుక్ కంపెనీ కల్పించిన సదుపాయాలనుబట్టి మీరు ఏమి తెలుసుకున్నారు

**రెండవ భాగము**

**ఈక్రింది సన్నివేశములలో ఒకదానిలో నీవు ప్రత్యక్ష భాగస్వామివైతే ఏమి చేస్తావు?**

7) ఆడవాళ్ళటోపీకొన్న  పార్వతీశం స్థానంలో మీరుంటే ఏమి చేస్తారు?

8) చదువు మాని ఇంటి వద్ద ఉన్న పార్వతీశం స్థానంలో మీరుంటే ఏమి చేస్తారు?

**ఈక్రింది సంఘటనలో ఒకదానికి 6వాక్యాలకు మించ కుండా పూరింపుము**

**9)** తమదేఊరు?తెలుగులో బాగామాట్లాడుతున్నారు? ----------------------

-------------------------------------------తెలుగుబాగాఅలవాటు అన్నాడు.

10)ఎక్కడకు పోవాల సామి--------------------------

----------------------------------వాళ్ళుకదలకుండ అక్కడే నిలబడ్డారు.

**ఈక్రింది వాటిలో ఒకఅంశముపైన15 వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి**

11) గ్రంధాలయాలు

12) విద్యార్థులు- రాజకీయాలు

13) దూరదర్శని

**ఈక్రింది వాటిలో ఒకఅంశముపైన లేఖ వ్రాయండి?**

14) వేసవి సెలవులలో ఏమి చేయతలచుకున్నావో తెలుపుతూతండ్రికి లేఖ వ్రాయుము?

15) నీకునచ్చిన కవిని గూర్చి తెలుపుతూ మిత్రునకు లేఖ వ్రాయుము?

16) మీపాఠశాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమములను తెలుపుతూ విద్యాశాఖాధికారికి లేఖ వ్రాయుము?

**ఈక్రింది జాతీయములలో మూడింటిని సొంతవాక్యాలలో వ్రాయుము**

17) సమకట్టు　　18) తామరతంపర

19) పట్టరానిదు;ఖము　　20) గొట్టలిపెట్టు

20) సలాంకొట్టు

## 10వతరగతి-తెలుగు బిట్ పేపరు-2- 2011

### మొదటిభాగము

**ఈక్రింది గద్య భాగమును చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి 4మా**

వీరేశలింగం పంతులుగారు ఆంధ్రభాషకు చేసిన సేవ ఎనలేనిది.పంతులుగారికి పూర్వము నవలా రచనలేదు. వారురచించిన'రాజశేఖరచరిత్ర' తెలుగులోమొదటి నవలగా ప్రసిద్ధిగాచినది. మహాకవి కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలము'ను తెలుగునకు అనువదించారు. వారు కవిగా సంపాదించిన కీర్తికంటే సంఘసంస్కర్తగా ఎనలేని ఖ్యాతి గడించారు. వితంతు వివాహములను,స్త్రీ విద్యను ప్రోత్సహించారు హితకారిణి సమాజమును స్థాపించి దాని ద్వారా అనాథస్త్రీ ఉద్ధరణకు పాటుపడ్డారు.

**ప్రశ్నలు**

1. తెలుగుభాషలో మొదటి నవల ఏది?
2. పంతులుగారు అనువదించిన నాటకమేది?
3. హితకారిణి సమాజము ద్వార వీరేశలింగం చేసిన సేవ ఏట్టిది ?
4. వీరేశలింగం దేనిని ప్రోత్సహించారు?

**ఈక్రింది పద్యమును చదివి దానిక్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి** 4మా

మొదలజూచిన కడుగొప్ప, పిదపకురచ,
ఆదికొంచెము,తరువాతనధికమగుచు
తనరుదినపూర్వ ,పర భాగజనితమైన
ఛాయపోలిక కుజన, సజ్జనులమైత్రి.

5. కుజనులమైత్రి ఎట్టిది?
6. సజ్జనులమైత్రి ఎట్టిది ?
7. కుజన-సజ్జనులమైత్రిని కవిదేనితో పోల్చి చెప్పాడు?
8. ఈ పద్యమునకు శీర్షిక నిర్ణయింపుడు?

### రెండవ భాగము

**క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోనికి మార్చుము**

9. ఈపరతంత్రజీవనమునెట్లు భరింతురు.
10. అటులబిత్తర పోయెదవేమి?

**క్రింది వాక్యాలలో క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలను వ్రాయండి?**

11. కవులకు కొన్ని అభిమానపదాలు ఉండవు.
12.పోతన భాగవతం వ్రాశాడు.

**క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోనికి మార్చుము.**

13 'నాతో ఇన్నిబేరాలులేవు' అనిరచయిత అన్నాడు

**ఈక్రింది వాక్యములోగీత గీసిన మాటను ప్రధానంచేస్తూ వాక్యాన్ని తిరిగివ్రాయండి**

14.**అంబేద్కర్** పుస్తకాలపురుగు

**ఈక్రింది కర్మణివాక్యాన్ని కర్తరివాక్యంగామార్చుము**

15. వివిధకవులచే సుభాషితాలు రచింపబడ్డాయి.

**ఈ క్రింది సామాన్యవాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చుము.**

16 లక్ష్మీబాయి గుంటూరు వెళ్ళింది.శారదానికేతనంలో చేరింది.

**ఈ క్రింది సామాన్యవాక్యాలను సంయుక్తవాక్యంగామార్చుము .**

17. నాసైకిలుదొరికింది. దొంగదొరకలేదు

**ఈక్రిందివానిలో రెండు జాతీయాలను వివరించండి**

18తామరతంపర 19 .చేజారిపోవు 20. వీధిపాలుజేయు

**10వతరగతి,తెలుగు ,పేపరు-1 ,మోడల్ బిట్‌పేపరు 2011**

**ఈక్రింది పద్యపాఠ్యాంశ రచయితలలో ఒకరిని గూర్చి వ్రాయుము** 1మా

1.ఓరుగల్లు 2. తామసి

**ఈక్రింది గద్యపాఠ్యాంశ రచయితలలో ఒకరిని గూర్చి వ్రాయుము** 1మా

3.నావిషయం 4. అంపకాలు

**ఈక్రింది పద్య పాఠ్యాంశములలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము** 1మా

5 ప్రవరునిస్వగతం 6.మాతృవేదన

**ఈక్రింది గద్య పాఠ్యాంశములలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము** 1 మా

7. చేనేతదృక్పథం 8.బొండుమల్లెలు

**ఈక్రింది పాత్రలలోఒక దాని స్వభావము** 1మా

9. జరితారి 10.లక్ష్మీబాయితండ్రి

**ఈక్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలు వ్రాయుము** 1మా

11.కులిశము 12.లతిక

**ఈక్రిందివానిలో ఒకదానికి వ్యుత్పత్తి వ్రాయుము** 1మా

13.కూలంకష 14.హవ్యవాహనుడు

**ఈక్రిందివానిలో ఒకదానికి అర్థము వ్రాయుము** 1మా

15. సంస్తుతి 16. భూరుహము

**ఈక్రిందివానిలో ఒకదానికి నానార్థము వ్రాయుము** 1మా

17. అంబ 18 గగనము

**ఈక్రిందివానిలో ఒక విగ్రహవాక్యమును సమాసంగా మార్చుము** 1మా

19. నాలుగైనముఖములు 20. ఉత్తముడైనపురుషుడు

**ఈక్రిందివానిలో ఒక సమాసమునకు ఉదాహరణ వ్రాయుము** 1మా

21. ద్వంద్వసమాసము , 22.రూపకసమాసం

**ఈక్రిందివానిలో ఒకదానికి సంధి విడదీసి వ్రాయుము** 1మా

23.ఘటికురాలు 24.దేవేంద్రుడు

**ఈక్రిందివానిలో ఒకదానికి సంధికార్యము వ్రాయుము** 1మా

25. అపనమ్మకపుటిరుసు 26.కుప్పగా బోసెను

**ఈక్రిందివానిలో ఒకదానికి వికృతిపదం వ్రాయుము** 1మా

27. అగ్ని 28.సాక్షి

**ఈక్రిందివానిలో ఒకదానికి ప్రకృతి వ్రాయుము** 1మా

29.బొట్టె 30.కొమరుడు

**ఈక్రింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి గణవిభజన చేయుము**

31.ధానకు నన్ను పిల్వకుము తన్వి విభావిభవాభిరామవై

**ఈక్రిందివానిలో ఒక పద్యానికి లక్షణం వ్రాయుము** 2మా

32. చంపకమాల 33. కందం

**ఈక్రింది పద్యపాదాలలో అలంకారాన్ని గుర్తింపుము** 1మా

34.చేనేత కార్మికులు తిండిలేక పనిలెక ఎలకల్లా మాడిపోతున్నారు

**ఈక్రిందివానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయుము** 1మా

35. ఉత్ప్రేక్ష 36. అర్థాంతరన్యాసం